# ఈనెల 12న దిశా సర్వసభ్య సమావేశం

- **జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**




**కొత్తగూడెం, జూన్ 10, ప్రజాజ్యోతి:** ఈనెల 12న మధ్యాహ్నం మూడు గంటలకు ఐ డి ఓ సి కార్యాలయం లో దిశా కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దిశా కమిటీ చైర్మన్, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి కో చైర్మన్ మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ , జిల్లాకు చెందిన శాసనమండలి, శాసనసభ్యులు, దిశా కమిటీ సభ్యులు, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొననున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు తమ శాఖలలో చేపడుతున్న పనుల పై నివేదికలతో సమావేశానికి హాజరు కావాలని అధికారులను ఆదేశించారు.

జాతీయ తెలుగు దినపత్రిక



ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం | 11 | జూన్ | 2025 ◆ పేజీలు : 4





- ఆపరేషన్ కగార్' నియంత పాలనకు పరాకాష్ట.
- పేదవర్గాల ఎర్ర జెండానే భరోసా.
- స్థానిక ఎన్నికల్లో కమ్యూనిస్టు సత్తా చాటుదాం
- గ్రామీణాభివృద్ధిపై ప్రేత్యేక ద్రుష్టి సారించాం.
- ప్రజాసమస్యలపై కమ్యూనిస్టు కార్యకర్తలు స్పందించాలి.
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు.
- ఉత్సాహంగా పాల్వంచ మండల సిపిఐ మహాసభ.
- కోర్టు సమయాన్ని వృధా చేసిన పరిపక్వత లేని అనర్హత పిటీషన్
- ప్రజాతీర్పుకు సరైన న్యాయం లభించింది

# ప్రశ్నించే కమ్యూనిస్టులపై కక్షకట్టిన 'మోడిషా'

**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 10, ప్రజాజ్యోతి :** ప్రశ్నించే కమ్యూనిస్టుల పై నరేంద్ర మోదీ, అమిత్ షా కక్ష కట్టి బూటకపు ఎన్కౌంటర్లు చేస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసన సభసభ్యులు కూనంనేని సాంబ శివరావు విమర్శించారు. మంగళ వారం మండల పరిధిలోని పాండు రంగాపురం గ్రామంలో సిపిఐ పాల్వంచ మండల 19వ మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కూనంనేని తొలుత అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి, మహాసభ ప్రారంభ సూచీగా అరుణ పతాకాన్ని ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు పలువురు మావోయిస్టుల ఎన్కౌంటర్లపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒకవేళ కేంద్ర ప్రభుత్వం ముందుకు రాకపోతే సుప్రీంకోర్టు ఈ కేసును సుమోటోగా స్వీకరించి న్యాయ విచారణకు ఆదేశించాలన్నారు. ఘటనపై ప్రధాని మోడీ, కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా శత్రుదేశంపై విజయం సాధించిన రీతిలో స్పందించడం విచారకరమని తెలిపారు. స్థానిక ప్రజల హక్కులు, వనరుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్న వారిని ఏకపక్షంగా ఎన్కౌంటర్ చేయడం మిగతా 2 లో...



# పార్టీ విధేయతకు పట్టం

- అంకుఠిత దీక్షపరుడికి దక్కిన అరుదైన గౌరవం
- పిసిసి జనరల్ సెక్రెటరీగా నల్లపు దుర్గాప్రసాద్.
- మారుమూల ఏజెన్సీ నుండి గాంధీభవన్ వరకు
- అంచలంచెలుగా ఎదిగిన వైనం
- జిల్లా వ్యాప్తంగా ప్రశంసల జల్లు



**చర్ల, జూన్10, ప్రజాజ్యోతి:** భద్రాచలం నియోజకవర్గం మారుమూల ఏజెన్సీ ప్రాంతం అయిన చర్ల మండలానికి చెందిన కరుడు గట్టిన కాంగ్రెస్ లీడర్ నల్లపు దుర్గాప్రసాద్ కి అరుదైన గౌరవం దక్కింది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గంలో జనరల్ సెక్రెటరీగా నియమితులయ్యారు. నాలుగున్నర దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ, అంచెలంచెలుగా ఎదుగుతూ పార్టీ నాయకులు కార్యకర్తల సహాయ మిగతా 2 లో...

# లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలు అందజేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

- పేదవారి స్వంతింటి కలను సాకారం చేసిన సిఎం రేవంత్ రెడ్డి,పొంగులేటి శ్రీనివాసరెడ్డి గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య
- గత పదేళ్లుగా పాలనకు పడకేసి,పైరవీలకు పెద్దపీట వేసిన బి.ఆర్.ఎస్



**టేకులపల్లి, జూన్ 10, ప్రజాజ్యోతి :** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళ పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం టేకులపల్లి మండలంలోని జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మిగతా 2 లో...

# జూన్ 12 న పండగ వాతావరణంలో బడులు ప్రారంభించాలి

- **అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ విద్యా చందన.**

**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 10, ప్రజాజ్యోతి:** జూన్ 12న పాఠశాలలో పునః ప్రారంభం కానున్న సందర్భంగా, అన్ని పాఠశాలలను సుందరంగా తీర్చిదిద్ది, మామిడి తోరణాలతో అలంకరణ చేసి, పండగ వాతావరణం లో విద్యార్థులను ఆహ్వానించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ విద్య చందన పాఠశాల ఉపాధ్యాయులను కోరారు, మంగళవారం స్థానిక డి ఆర్ డి ఏ కార్యాలయం నుండి నిర్వహించిన



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని అన్ని మండలాల అభివృద్ధి అధికారులు, మండల విద్యాధికారులు, ఏపీఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మిగతా 2 లో...

## పార్టీ విధేయతకు పట్టం

(మొదటి పేజీ తరువాయి...)

సహకారాలతో ముందుకు పార్టీని నడిపిస్తూ, తను నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయిన గడ్డు పరిస్థితులలో కూడా కాంగ్రెస్ పార్టీ లీడర్ గా తన కేడర్ని కాపాడుకుంటూ కార్యకర్తలకు ధైర్యంగా నిలబడి భద్రాచలం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అంటే దుర్గన్న, దుర్గన్న అంటే కాంగ్రెస్ పార్టీగా ముద్ర వేసుకున్న ఏకైక లీడర్ నల్లపు దుర్గాప్రసాద్. ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఇతర పార్టీలలోకి జంపు కాకుండా, పదవులకు ఆశపడి కొంతమంది, వ్యాపారాలు కాపాడుకోవడానికి కొంతమంది, కాంట్రాక్టులు చేజిక్కించుకోవడానికి కొంతమంది నైతిక విలువలను కోల్పోయి ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి జంప్ అవుతున్న ఈ రోజుల్లో పార్టీ అధికారం కోల్పోయి నిస్సహాయ స్థితిలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ జెండా వదలకుండా నిరంతరం పార్టీ కోసం పనిచేసిన కృషీవలుడు, అపర భగీరథుడు నల్లపు దుర్గాప్రసాద్. పార్టీ పదవులకు ఆశపడకుండా కార్యకర్తలను నాయకులను తనదైన శైలిలో ముందుకు నడిపిస్తూ నిరుత్సాహానికి నిస్సహాయతకు గురికాకుండా పార్టీ మరలా అధికారంలోకి వచ్చేంతవరకు నిరంతరం పార్టీ కోసం కృషిచేసిన వ్యక్తి నల్లపు దుర్గాప్రసాద్. అటువంటి కరుడుగట్టిన కాంగ్రెస్ వాదిని గుర్తించి అధిష్టానం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గంలో జనరల్ సెక్రెటరీగా నియమించడం పార్టీ విధేయతకు, నిజమైన కృషికి తగిన గుర్తింపుగా చెప్పవచ్చు. చర్ల మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులడు నల్లపు దుర్గాప్రసాద్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీగా ఎన్నిక కావడంతో జిల్లాలో, భద్రాచలం నియోజకవర్గంలో, ముఖ్యంగా చర్ల మండలంలో నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా చర్ల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. బాణాసంచా కాల్చి, స్వీట్లు తినిపించుకొని, టిపిసిసి జనరల్ సెక్రెటరీ నల్లపు దుర్గాప్రసాద్ కు పూల బొకేలు అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టిపిసిసి జనరల్ సెక్రెటరీ నల్లపు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ 1982లో రాజకీయ అరంగ్రేటం చేసిన తాను నాలుగున్నర దశాబ్దాల పాటు అనేకమంది పెద్దల సహాయ సహకారాలతో వివిధ హోదాల్లో పార్టీ అభివృద్ధికి తమ శక్తి మేర కృషి చేశానని, దీనిలో పార్టీ కార్యకర్తలు అందించిన సహకారం మరువలేనిదని అన్నారు. తమకు జనరల్ సెక్రెటరీ పదవి రావడానికి విశేష కృషి చేసిన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, జనరల్ సెక్రెటరీ నియామకానికి దోహదపడ్డ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, డిసిసి అధ్యక్షులు పోదేం వీరయ్య, ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్పా శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్రంకి ఉదయ ప్రభాకర్, బండారి రామకృష్ణ, చీమకుర్తి వీరభద్రం, గుండె పూడి భాస్కరరావు, చీమలమర్రి మురళీకృష్ణ, విజయ్ నాయుడు, కారంపూడి సాల్మన్ రాజు, ఆవుల పుల్లారావు, తోటమల్ల వరప్రసాద్, రుంజ రాజా, మడకం పద్మజ, కట్ట అమ్మాజీ, గూడపాటి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## కనితి సతీష్ హత్య కేసులో కీలక నిందితుడు అరెస్టు



**భద్రాచలం , జూన్ 10 (ప్రజాజ్యోతి ):** ఈనెల 7న పట్టణంలోని ఏ ఎస్ఆర్ కాలనీలో జరిగిన కణితి సతీష్ హత్య కేసులో కీలక నిందితుడు గుంజ సాయిరాంను అరెస్టు చేసినట్లు భద్రాచలం ఏ ఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ తెలిపారు. ఈ కేసు ను సీరియస్‌గా పరిగణించి విచారణ చేపట్టడం జరిగిందని, ఈ కేసులో నిందితుల పట్టుకునేందుకు మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ దర్యాప్తులో భాగంగా ప్రధాన నిందితుడు గుంజా సాయిరాం ను భద్రాచలం పోలీస్ సిబ్బంది అదుపులోకి తీసుకుని భద్రాచలం ప్రధాన మేజిస్ట్రేట్ ముందు హాజరు పరుచుతున్నామన్నారు. హత్య కేసులో పాల్గొన్న నిందితుల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయనీ తెలిపారు. ప్రధాన నిందితుడి అరెస్టులో చాకచక్యంగా వ్యవహరించిన టౌన్ ఇన్‌స్పెక్టర్ ఎం. నాగరాజు, ఎస్.ఐ లు స్వప్న, సతీష్, రామకృష్ణలతో పాటు వారి బృందాన్ని ఆయన అభినందించారు.

# ప్రశ్నించే కమ్యూనిస్టులపై కక్షకట్టిన 'మోడిషా'.




(మొదటి పేజీ తరువాయి...)

సమంజసం కాదని పేర్కొన్నారు. ఇది శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యగా చూడాలని అన్నారు. 2026 మార్చి 31 వరకు నక్సలైట్లను అంత ముందిస్తామని లక్ష్యంగా పెట్టుకుని మరి ఎన్ కౌంటర్లు చేస్తుండడం, మరోపక్క తాము శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టులు ప్రకటిస్తున్నప్పటికీ పట్టించుకోకపోవడం ద్వారా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ఎన్ కౌంటర్లకు పాల్పడుతున్న విషయం స్పష్టమవుతుందన్నారు. ఇది ప్రజాస్వామిక హక్కులకు విఘాతం కలిగించే అంశమని, వీటన్నింటినీ పరిగణలోకి తీసుకొని సుప్రీంకోర్టు న్యాయ విచారణ చేపట్టవలసిన అవసరం ఉందని కోరారు. పేద ప్రజలకు ఎర్ర జెండానే భరోసా అని, పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని, నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, ప్రతి పంచాయతీలో సిపిఐ ప్రాతినిధ్యం ఉండే విధంగా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. తనను ఎమ్మెల్యే గా గెలిపించిన ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని, గ్రామీణ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పనులకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తలిపారు.

అంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి SK సాబీర్ పాషా మాట్లాడుతూ దోపిడీ, అణచివేతకు గురవుతూ దుర్భరజీవితం గడుపుతున్న ఏజెన్సీ పల్లె ప్రజల జీవన ప్రమాణాల మార్పుకు నంది పలికి ఆధునికతవైపు నడిపించింది ఎర్ర జెండానేనని, అసమానతలు లేని సమాజ నిర్మాణమే కమ్యూనిస్టుల అంతిమ లక్ష్యమని, అన్యాయం, దోపిడీ, అణచివేతలున్నంతకాలం ఎర్రజెండా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పూర్తి అవగాహన తో ప్రజాసమస్యలపై స్పందించాలని పిలుపునిచ్చారు. గుండాల నాగరాజు, నిమ్మల రాంబాబు, కొంగర అప్పారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, నరాటి ప్రసాద్, సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, వీ పద్మజ, ప్రజాసంఘాల నాయకులు చెన్నయ్య, వేముల కొండలరావు అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, వేములపల్లి శ్రీను, మనేం వెంకన్న, శనగారపు శ్రీనివాసరావు నరహరి నాగేశ్వరరావు, వట్టి కొండ మేరమ్మ, ఎల్లంకి శివరావు, వగెల పద్మ, మేక రాంబాబు, చంచలపురి శ్రీనివాసరావు, సాయిల శ్రీను, జరుపుల మోహన్, మాలోత్ హరి, సుంకర రంగారావు, లావుడియా చందులాల్, ఎంట్రావత్ ప్రభావతి, మద్దుల వీర మోహన్ రావు, బానోత్ విజయ్, జక్కుల లింగేశ్వర్, ఆడపు పెద్ద వెంకటరామయ్య, భూక్యా రమేష్, ఆవుల సతీష్, వనపర్ల జకరయ్య, లచ్చిరాం, చల్లా కృష్ణ, ఉంద్రావత్ రవి, నిట్టమృత్ రావు, వజ్జ వాసు, కుంజా రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 12 న పండగ వాతావరణంలో బడులు ప్రారంభించాలి

(మొదటి పేజీ తరువాయి...)

అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ విద్య చందన మాట్లాడుతూ పాఠశాల ప్రారంభానికి ముందే విద్యార్థులకు అందవలసిన ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులు పాఠశాలకు చేరేలా చూసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి సంబంధిత విభాగాలతో సంప్రదించి ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలన్నారు. బడిబాట షెడ్యూల్ ప్రకారం ఇంటింటికి వెళ్లి సర్వే చేసి బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత యూనిఫామ్, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోటు పుస్తకాలు, పోషక విలువలతో కూడిన మధ్యాహ్న భోజనం, డిజిటల్ విధానంలో తరగతుల బోధన, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్(ఏ1)ద్వారా నాణ్యమైన విద్య బోధన మౌలిక వసతులతో కూడిన భవనాలు వంటి సదుపాయాలగూర్చి వివరించి ప్రజలను చైతన్య పరచాలన్నారు. నీరు నిలువ ఉండే ప్రాంతాన్ని బట్టి ప్రతి పాఠశాలలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ సమావేశం లో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర చారి మాట్లాడుతూ.. పాఠశాలలు 12వ తేదీన ప్రారంభం అవుతున్న సందర్భంగా, పాఠశాల ఆవరణలోని పిచ్చి మొక్కలు పొదలు శుభ్రం చేసి విషపురుగులు లేకుండా పాఠశాలలోని తరగతి గదులు శుభ్రంగా కడిగి సిద్ధం చేసుకోవాలన్నారు. జూన్ 12న పండుగ వాతావరణం లో విద్యార్థులను, తల్లిదండ్రులను, గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులను, స్థానిక రిటైర్డ్ ఉద్యోగులను ఆహ్వానించి తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి 2025-26 వ విద్యా సంవత్సరమునకు సంబంధించిన పాఠశాల విద్యా ప్రణాళికను తయారు చేసుకోవాలన్నారు . అంగన్వాడీ టీచర్ల సహకారంతో, గ్రామంలోని 5సం. రాలు నిండిన ప్రతి పిల్లవాడు కచ్చితంగా ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా 100% నమోదుకు కృషిచేయాలని సూచించారు. గ్రామంలో బడి బయట పిల్లలు ఎవరైనా ఉంటే వారిని వెంటనే పాఠశాలల్లో చేర్పించి బడిబయట పిల్లలు లేని గ్రామంగా చూసుకోవాలన్నారు. కలెక్టర్ సూచనల మేరకు అన్ని పాఠశాలల్లో ఆరు రకాల చెట్లు, ఐదు రకాల ఔషధ మొక్కలు పెంచే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. బడిబాట కార్యక్రమానికి సంబంధించి రోజువారి షెడ్యూల్డ్ ప్రకారం కార్యక్రమాలను నిర్వహించి, ప్రతిరోజు బడిబాట రిపోర్టును , యూనిఫారం వివరాలను ఐ.ఎస్.ఎం.ఎస (స్కూల్ ఎడ్యుకేషన్ యాప్) నందు ప్రధానోపాధ్యాయులు నమోదు చేయాలన్నారు. విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్( వి ఈ ఆర్) ను ప్రధానోపాధ్యాయులు అప్డేట్ చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డి ఆర్ డి ఓ నీలేష్, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ లు యస్. కె. సైదులు, ఎన్. సతీష్ కుమార్ డిపిఎం లు రంగారావు, నాగజ్యోతి, ఎంపీడీఓ, ఎం ఈ ఓ ఏపిఎం లు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అందజేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



(మొదటి పేజీ తరువాయి...)

పేదవారి స్వంతింటి కలను సాకారం చేసిన సిఎం రేవంత్ రెడ్డి,పొంగులేటి శ్రీనివాసరెడ్డి గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలి ఏర్పాటుచేసిన ఇందిరమ్మ ఇళ్ళ లభిదారుల పట్టాల పంపిణీ (ప్రొసీడింగ్) కార్యక్రమానికి నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదేళ్లుగా ప్రతీ పేదవానికి సొంతింటి కల కలలాగే మిగిలిపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ళ పట్టాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకు సభాముఖంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.మొదటి విడతలో పేర్లు రానివారు నిరాశ చెందవద్దని,ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణ ప్రక్రియ విడతల వారీగా ఉంటుందని,మిగిలిన లబ్దిదారులు నిరాశ చెందకుండా మండల కమిటీ వారికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ వీరభద్రం, ఎం.డీ.ఓ గాంధీ,టేకులపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ తాటిపాముల సురేష్,బోడు సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్,ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బాణోత్ రాంబాబు,టేకులపల్లి మండల అధ్యక్షుడు భూక్యా దేవా నాయక్, సొసైటీ డైరెక్టర్ ఉల్లోజి ఉదయ్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈది గణేష్,మొకాళ్ళ పోషాలు,మూడ్ సంజయ్,ఇస్లావత్ రెడ్యా నాయక్, బాణోత్ భద్రు, బోడా మంగీలాల్ నాయక్,బుర్రా ధర్మయ్య గౌడ్,గడ్డం మదు రెడ్డి,రావూరి సతీష్,భూక్యా సర్దార్,బాణోత్ రవి,మైనార్టీ నాయకులు మొహ్మద్ ఆఫ్రొజ్,బొడ్డు అశోక్,ధర్మ,రేఖా శివాజీ యాదవ్,యువజన కాంగ్రెస్ నేతలు భూక్యా ఈశ్వర్,మూడ్ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు ఏరియాలో పర్యటించిన సింగరేణి డైరెక్టర్





**ఇల్లందు, జూన్ 10, ప్రజాజ్యోతి :** ఇల్లందు ఏరియాలో సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండీ ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు, జియం (క్వాలిటీ) కనకయ్య మంగళవారం పర్యటించారు. ఇల్లందు ఏరియాలోని జెకె-5 ఓసీ, నూతన జెకె కోల్ మైన్ ప్రాజెక్ట్ కు సంబంధించిన స్థలాలను పరిశీలించారు. జెకె ఓసీ పని స్థలాలను సందర్శించి అక్కడ జరుగుతున్న రోజు వారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను ఎస్ఓటూ జియం రామస్వామి ని అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజు వారి లక్ష్యాలను అధిగమించాలని, బొగ్గు ఉత్పత్తి, రవాణాకు ఎలాంటి ఆటంకం కలుగకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలన్నా రు. బొగ్గు నాణ్యత సామర్థ్యం పెంచే జి.13 బొగ్గు ఉత్పతి అయ్యేలా చూడా లని, ఉపరితల గనుల్లో ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలు, రక్షణతో కూడిన ఉత్పత్తి తీయాలని సూచిం చారు. అనంతరం జెకె కోల్ మైన్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుకు సంబంధించిన స్థలా లను పరిశీలించి రివ్యూ చేపట్టారు. నూతన ఓసికి సంబంధించిన పనులను త్వరగా పూర్తి చేసి బొగ్గు రవాణా జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్ర మంలో జెకె కోల్ మైన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎ. కృష్ణ మోహన్ రావు, కోయగూడెం పిఓ గోవింద రావు, అధికారులు పాల్గొన్నారు.

## యువ క్రీడాకారుడు కి 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం



**భద్రాచలం టౌన్, జూన్ 10(ప్రజాజ్యోతి):** బ్రెస్ట్ క్రికెట్ అకాడమీ భద్రాచలం లో శిక్షణ పొందుతున్న ఇటీవల కాలంలో హైదరాబాదులో జరిగినటువంటి క్రికెట్ లీగ్ ఫ్రెండ్లీ మ్యాచ్లో 73 బంతుల్లో 214 పరుగులు చేసి 17 సీక్సులు 22 ఫోర్లు సాధించిన జి ప్రసన్నకుమార్ ఆర్థికంగా పేదవాడు ఈ విషయాన్ని భద్రాచలం రోటరీ క్లబ్ ఉపాధ్యక్షులు, క్రికెట్ అభిమాని షేక్ అజీమ్ ప్రముఖ ఐటీసీ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లడంతో పాకాల దుర్గాప్రసాద్ తన నివాసంలో ప్రసన్నకుమార్ కు శాలవతో సత్కరించి క్రికెట్ కిట్ కు కావాల్సిన 15000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ క్రికెట్ అకాడమీ కోచ్ శ్రావణ్ తేజ క్రీడాకారులు పాల్గొన్నారు.

## మాలల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

- మాల మహానాడు ప్రధాన కార్యదర్శి అల్లాడి పాల్ రాజ్



**భద్రాచలం టౌన్, జూన్ 10(ప్రజాజ్యోతి ):** జూన్ 14న కొత్తగూడెంలో జరిగే మాలల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజ్ అన్నారు. స్థానిక ఏఎస్ఆర్ కాలనీ నందు మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం డేగల శివ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో అయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని 23 మండలాల ప్రతి గ్రామం నుండి మాల మహానాడు నాయకులు కార్యకర్తలు మాల మేధావులు, మాల ఉద్యోగులు, మాల యువకులు, మాల మహిళలు, మాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని మాలల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాల మహానాడు నాయకులు అల్లాడి రాజు, వెంకటేశ్వర్లు, తిరుమల కుమార్ ,తుమ్మల రాణి,కే సంధ్య, డేగల వెంకటమ్మ, భాస్కర్ రావు, ఎర్ర పోతుల నర్సమ్మ, కళావతి ,రాయపూడి లక్ష్మి , అల్లాడి సునీత అల్లాడి కమలా రాణి, సుధారాణి విజయ తుమ్మల కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ పోల్ టాక్స్ రద్దు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



**ఇల్లందు, జూన్ 10, ప్రజాజ్యోతి :** గత 30 ఏళ్లుగా ఇల్లందు పట్టణ, మండల ప్రాంతాలలో కేబుల్ టీవీ ద్వారా వినియోగదారులకు నాణ్యమైన ప్రసారాలతో వినోదాన్ని అందించడం జరుగుతుందని, ఈ మధ్యకాలంలో విద్యుత్ శాఖ అధికారులు కేబుల్ ఆపరేటర్ల పై విద్యుత్ పోల్ టాక్స్ లు వసూలు చేయడాన్ని రద్దు చేయాలని కోరుతూ మంగళవారం కేబుల్ టీవీ ఆపరేటర్లు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతి పత్రం అందజేశారు. కేబుల్ టీవీ రంగం ద్వారా ఎంతోమంది కుటుంబాలు ఆధార పడి ఉన్నాయని, మారుతున్న కాలానికి అనుగుణంగా తమ కేబుల్ సేవలను సైతం మార్పు చేసుకుంటూ వస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నడు లేని విధంగా ప్రస్తుత ప్రజాపాలన ప్రభుత్వంలో విద్యుత్ శాఖ అధికారులు కావాలని కేబుల్ ఆపరేటర్ల పై బలవంతంగా పోల్ టాక్స్ లను వసూలు చేయడం జరుగుతుందని తెలిపారు. వినియోగదారులకు వినోదాన్ని పంచేందుకు తాము నిరంతరం కృషి చేయడం జరుగుతుందని, కానీ కార్పొరేట్ సంస్థలు ఈ రంగంలోకి ప్రవేశించి తమ జీవితాలు ఆగమ్య గోచరంగా తయారు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేబుల్ ఆపరేటర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి విద్యుత్ పోల్ టాక్స్ లను రద్దు చేయించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే కేబుల్ ఆపరేటర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేబుల్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన నూతన కమిటీ ఎన్నిక

**బూర్గంపహాడ్ జూన్ 10 (ప్రజా జ్యోతి):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాకలో సేవాలాల్ సేన కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర సేవాలాల్ సేన కో కన్వీనర్ బాణావత్ హుస్సేన్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బూర్గంపహాడ్ మండల సేవాలాల్ సేన నూతన కమిటీని ఎన్నుకున్నారు. కాగా మండల అధ్యక్షుడిగా గుగులోతు రాంబాబు నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా సురేష్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం సారపాక టౌన్ యూత్ అధ్యక్షులు భూక్యా వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి భూక్యా భిక్షం, ఉపాధ్యక్షులు గుగులోత్ గణేష్, సలహాదారులుగా అజ్మీర రాంజీ, ధరావత్ రాములు, లోక్య ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికైన మండల నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ మండలంలో గిరిజన సమస్యలపై పోరాడుతామని తెలిపారు.



## సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిధని ఎమ్మెల్యే కోరం



**టేకులపల్లి, జూన్10, ప్రజాజ్యోతి :** సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిధని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. టేకులపల్లి మండల పరిధిలోని 44 మంది లబ్ధిదారులకు రూ.12.56 లక్షల విలువగల చెక్కులను పంపిణీ చేశారు. చికిత్స కోసం అందిస్తున్న సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దేవానాయక్ , నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ , మండల నాయకులు ఈది గణేష్, రెడ్యానాయక్, పోశాలు, భద్రు, సర్దార్, మధురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాలకై ముఖాముఖీ



**ఇల్లందు, జూన్ 10, ప్రజాజ్యోతి :** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జియం వీసం. కృష్ణయ్య ఆదేశాల మేరకు కారుణ్య నియామకాల యల్ ఎస్పిల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగులకు మంగళవారం జియం కార్యాలయంలో ముఖాముఖీ (ఇంటర్వ్యూ) నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఓటూ జియం రామస్వామి, సిహెచ్పి ఇంచార్జ్ క్రిస్టఫర్ మాట్లాడుతూ ఇల్లందు సెక్యూరిటీ డిపార్టుమెంట్ నుండి కారుణ్య నియామకాల యల్.యస్.పి కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగి వారసుడికి వారి కుటుంబ సభ్యులు, సాక్షుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించి అన్ని వివరాలు నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. ఇంటర్వ్యూలు పూర్తి అయిన తరువాత అందరిని వైద్యపరీక్షల కొరకు పంపించి నియామక ఉత్తర్వులు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు, ఏరియా వర్క్ షాప్ డిజియం నాగరాజు నాయక్, ఏరియా సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, క్లర్క్స్ రామకృష్ణ, అపర్ణ, మధు తదితరులు పాల్గొన్నారు.

## అసైన్మెంట్ భూమిలకు పట్టా పాస్బుక్కులు కల్పించాలి

**పాల్వంచ(రూరల్), జూన్ 10,ప్రజా జ్యోతి:** పాల్వంచ మండలం పాండురంగాపురం రైతు వేదికలో రైతు సదస్సులో పాల్వంచ తాసిల్దార్ ధారా ప్రసాద్ పాండురంగాపురం తండా రైతులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. 1986 లో ప్రభుత్వం గిరిజన రైతులకు 70 మంది రైతులకు పాసుబుక్కులు ఇచ్చారు కానీ భూమి ఇవ్వలేదు.కొంతమంది తెలంగాణ పాసుబుక్కులు ఇచ్చి కొంత మందికి మొండి చేయి చూపించారు.పాండురంగాపురం రెవెన్యూ గ్రామపంచాయతీలో సీలింగ్ లో ఉన్న ఎనిమిది వందల ఎకరాల సీమల బోడు లో కలదు సర్వేనెంబర్ 126 తో 1826 ఎకరాలు అసైన్మెంట్ భూమి కలిగి ఉన్నది ఉమ్మడి పాండురంగాపురంలో ఉన్న గిరిజన రైతులకు సర్వే చేసి భూమి ఇప్పించగలరని వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సేవా లాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు గుగులోత్ బద్రు నాయక్, యువ సేన జిల్లా అధ్యక్షులు బానోత్ భరత్, నాయక్ పాండురంగపురం మాజీ సర్పంచ్ భూక్యా బిచ్చ నాయక్ ఆంగోత్ రాములు నాయక్,కిషన్ హేమ్ చందర్, భూక్య బేబీ,గోపాల్ హుస్సేన్ నాయక్,తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## మిషన్ భగీరథ నిర్వహణపై కేంద్ర జలశక్తి అడిషనల్ సెక్రటరీ సమీక్ష

**భద్రాచలం, జూన్ 10(ప్రజాజ్యోతి ) :** జల్ జవీన్ జల శక్తి మిషన్ ద్వారా మారుమూల గ్రామాల్లో చేపడుతున్న మంచినీటి వసతి, శానిటేషన్పరంగా చేపట్టే పనులు కనీసం 30ఏళ్లపాటు చెక్కు చెదరకుండా ఉండేలా నిర్మాణాలు చేపట్టి పూర్తి చేయాలని మినిస్ట్రీ ఆఫ్ జలశక్తి న్యూఢిల్లీ అడిషనల్ సెక్రటరీ కమల్ కిషోర్ రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, ఐటీడీఏ పీవోలను ఆదేశించారు. మంగళవారం న్యూఢిల్లీ జలశక్తి కార్యాలయం నుంచి వివిధ రాష్ట్రాల్లోని జిల్లా కలెక్టర్లతో పాటు తెలంగాణలోని కలెక్టర్లు, ఐటీడీఏ పీవోలతో మిషన్ భగీరథ పనునల క్షేత్రస్థాయి పరిస్థితులపై సమీక్షించారు. మారుమూల ప్రాంతాల్లో మంచినీటి సరఫరా సక్రమంగా ఉండాలని, గ్రామాల్లోని ప్రజలను బట్టి ట్యాంకు న ఇర్మాణం చేపట్టి ప్రతి రోజు నీటి సరఫరా అయ్యేలా చూడాలని, గ్రామాల వారీగా కమిటీలను ఏర్పాటు చేసి ఏమైనా సమస్యలుంటే ప్రతి నెల గ్రామ పంచాయతీల వారీగా సమీక్షించాలన్నారు. మిషన్ భగీరథకు సంబంధించి కొత్త కనెక్షన్లు సర్వే నిర్వహిస్తున్నామని భద్రాద్రి జిల్లాలో 8 పీవీటీజీ హ్యాబిటేషన్లలో 365 కుటుంబాలకు కనెక్షన్లు ఇచ్చామని 25 లక్షల వ్యయంతో వాటర్ ట్యాంకు నిర్మించడానికి ప్రణాళికలు చేస్తున్నామని పీవో వివరించారు. అలాగే గ్రామ కమిటీ సభ్యులు 497 మందిని ఎంపిక చేసి మూడు రోజుల శిక్షణ అందించి వారిని మంచినీటి సహాయకులుగా ఏర్పాటు చేశామని మంచినీటి సరఫరాలో మరమ్మత్తులు చేయడం, శానిటేషన్ పరంగా శుభ్రం చేయడం వంటి పనులు వారి ద్వారా చూస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ నళజని, ఆర్.డబ్ల్యు.ఎస్. ఈఈ తిరుమలేష్ పాల్గొన్నారు.

## దివ్యాంగుల సహాయ ఉపకరణాలకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ



**భద్రాచలం, జూన్ 10 (ప్రజా జ్యోతి ) :** జిల్లాలోని దివ్యాంగుల సహాయ ఉపకరణాల కోసం అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనిన తెలిపారు. సహాయ ఉప కరణాల కోసం జీవోబీఎంఎంఎస్ వెబ్సైట్లో ఈ నెల 18 లోపు దరఖాస్తు చేసు కోవాలని కోరారు. అర్హతను అనుసరించి ఎంపిక చేసిన వారికి పరికరాలు అందిస్తామని తెలిపారు.

## చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి

**టేకులపల్లి,జూన్10, ప్రజాజ్యోతి :** కడుపులో నొప్పి తట్టుకోలేక పురుగు మందు తాగిన వృద్ధురాలు చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన దాస్ తండా గ్రామంలో చోటు చేసుకుంది. టేకులపల్లి ఎస్సై ఆలకుంట రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం టేకులపల్లి మండలం దాస్ తండా గ్రామానికి చెందిన గుగులోత్ శాంతి (74) అనే వృద్ధురాలు గత కొన్ని రోజులుగా కడుపులో నొప్పితో బాధపడుతుంది. సోమవారం సాయంత్రం కడుపులో నొప్పితట్టుకోలేక గుర్తు తెలియాని పురుగుమందు తాగింది. విషయం గమనించిన కుటుంబ సభ్యులు కొత్తగూడెం ప్రభుత్వ హాస్పటల్కి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందింది. కుమారుడు గుగులోత్ సైదులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మృతురాలికి భర్త చనిపోయ్యారు.

## విత్తన దుకాణాలలో టాస్క్ ఫోర్స్ తనిఖీలు





**టేకులపల్లి,జూన్10, ప్రజాజ్యోతి:** మండలలోని విత్తన దుకాణాలలో వ్యవసాయ టాస్క్ ఫోర్స్ ఏడిఏ నర సింహారావు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. టేకుల పల్లి,కోయగూడెం గ్రామం లోని విత్తన దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనుమతి లేని విత్తనాలు ఏమైనా నిలువ ఉన్నాయో లేదో అని సోదాలు చేశా రు.విత్తన లైసెన్స్ లు ఉన్నాయోలేదో,ఉంటే గడువు ఉందో లేదో సరి చూశా రు.విత్తన డీలర్స్ అందరూ కూడా తప్పకుండా ప్రభుత్వ అనుమతి పొందిన విత్తనా లు మాత్రమే అమ్మాలని, నాణ్యమైన విత్తనాలను.అనుమతి లేని విత్తనాలు ఏమి లభించ లేదని, కానీ ఇలాంటి తనిఖీలు మునుముందు మరిన్ని చేస్తామని, రైతులు అనుమతి లేని విత్తనాలు కొన వద్దని,అనుమతిలేని విత్తనాలు అమ్మేవారి వివరాలు పోలీసులకు వ్యవసాయ అధికారులకు తెలుపాలని కోరారు. మండల వ్యవసాయ శాఖ అధికారి అన్నపూర్ణ సిబ్బంది పాల్గొన్నారు.

# కూనంనేనికే దక్కిన న్యాయ విజయం

- న్యాయస్థానంలో ప్రత్యర్థులకు భంగపాటు
- ర్యాలీలు నిర్వహించిన సిపిఐ, ఎఐటియుసి కార్యకర్తలు



**ఇల్లందు, జూన్ 10, ప్రజాజ్యోతి:** కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ కార్యదర్శి కూనంనేని సాంబశివరావుకు న్యాయ విజయం దక్కిందని,న్యాయస్థానంలో ప్రత్యర్థులకు భంగపాటు ఎదురైందని సిపిఐ రాష్ట్రసమితి సభ్యుడు కె.సారయ్య అన్నారు. మంగళవారం సిపిఐ, ఎఐటి యుసి ఆద్వర్యంలో కూనంనేనిపై ఉన్న కేసును హైకోర్టులో కొట్టివేయడాన్ని హర్షిస్తూ పాత బస్టాండ్ వద్ద సిపిఐ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సారయ్య మాట్లాడుతూ 2023 నవంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు అపూర్వ విజయాన్ని అందిస్తే ప్రజల విశ్వాసాన్ని అపహాస్యం పాలు చేయాలని కొందరు ప్రయత్నించారన్నారు. ప్రజాభిమానం పక్షానే న్యాయం నిలబడుతుందన్న నానుడి నిజం చేస్తూ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు కమ్యూనిస్టు వ్యతిరేకులను భంగపాటుకు గురి చేసిందన్నారు. అత్యున్నత న్యాయస్థానం తీర్పుతో కూనంనేనికు మరో విజయం దక్కిందని, 2023 ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి సిపిఐ అభ్యర్థిగా పోటీ చేసిన కూనంనేని సాంబశివరావుకు నియోజక వర్గ ప్రజలు పట్టం కట్టారని గుర్తు చేశారు. కూనంనేని ప్రజాభిమానం ముందు నిలబడలేక ఎన్నికల్లో చతికిలబడిన కొందరు ఎన్నికల అఫిడవిట్ లో తప్పుందని న్యాయస్థానాన్ని ఆశ్రయించారని, సుదీర్ఘ విచారణ తర్వాత న్యాయస్థానం కూనంనేనిపై దాఖలైన పిటిషన్ ను కొట్టివేస్తూ ఈనెల 9న తీర్పు ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దేవరకొండ శంకర్, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి యండి.నజీర్ అహ్మద్, పట్టణ కార్యదర్శి బందం నాగయ్య, బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాస శ్రీనివాసరావు, టిజీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ కృష్ణ, ఫిట్ కార్యదర్శులు నూనె శ్రీనివాస్, నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, మాషం భూషణం, దాట్ల వెంకటేశ్వర్లు, పి. యుగేందర్, మంచాల వెంకటేశ్వర్లు, బొల్లేద్దుల శ్రీనివాస్, పైడి రాజు, గుడిపెల్లి భాస్కర్, ఓరం శ్రీనివాస్, ఆలేం రాఘవేంద్రరావు, దీన్ దయాల్, మసూద్ ఆలి, రాము, చిక్కా శ్రీనివాస్, మురహరి, గాదే పాపారావు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## అంజన్నకు అభిషేకం...రామయ్యకు కల్యాణం



**భద్రాచలం కల్చరల్ , జూన్ 10(ప్రజాజ్యోతి ) :** భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి వారి ఆలయంలోని దాసాంజనేయస్వామి వారికి మంగళవారంను పురస్కరించుకొని ప్రత్యేక అభిషేకం, తమలపాకులతో అర్చన నిర్వహించారు. ఈ సమయంలో అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామి వారికి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, వేద ఆశీర్వచనంను వైదిక సిబ్బంది నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా నేడు జేష్టాభిషేకం సందర్భంగా స్వామి వారి నిత్యకల్యాణం నిలిపి వేయనున్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమం

**టేకులపల్లి,జూన్10, ప్రజాజ్యోతి:** మండలంలోని సెక్టర్ బొమ్మనపల్లి 2, సులానగర్ సెక్టర్ అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట, బడిబాట కార్యక్రమం టేకులపల్లి ప్రాజెక్టు సిడిపిఓ మంగతార ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీ నుంచి 17వ తేదీ వరకు బడి బాట కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. మూడు సంవత్సరాల నిండిన పిల్లలను,నాలుగు సంవత్సరాల నిండిన పిల్లలను అంగనవాడి కేంద్రాలలో జాయినింగ్ చేసుకుంటామని వారు తెలిపారు. ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను గవర్నమెంట్ స్కూల్ లలో చేర్పిస్తామని వారు తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో నర్సరీ ఎల్కేజీ, యూకేజీ లకు గాను ఇంగ్లీష్ మీడియం వర్క్ బుక్స్ అందుబాటులో ఉన్నాయని తల్లులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ కే. యశోదమ్మ ,హెల్త్ డిపార్ట్మెంట్ సిహెచ్ఓ డి హారిక , అంగనవాడి టీచర్స్ ఎన్. విజయలక్ష్మి ,డి. విజయ ,హెల్పర్స్ లక్ష్మి, సుజాత, తల్లులు, కిషోర్ బాలికలు,పిల్లలు మదర్స్ కమిటీ వాళ్లు తదితరులు పాల్గొన్నారు.



## నేడు భద్రాద్రి రామయ్యకు జేష్టాభిషేకం

- అంకురార్పణ నిర్వహించిన వైదిక సిబ్బంది
- నేడు నిత్యకల్యాణాల నిలిపివేత

**భద్రాచలం కల్చరల్ , జూన్ 10(ప్రజాజ్యోతి ) :** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో బుధవారం జరిగే జేష్టాభిషేక మహోత్సవానికి మంగళవారం సాయంత్రం అంకుర్పాణ నిర్వహించారు. పవిత్ర గోదావరి నది నుంచి తీర్థబిందెతో గోదావరి జలాలను మేళతాళాల మధ్య తీసుకొచ్చారు. అలాగే యాగశాలలో ప్రత్యేక హోమం నిర్వహించారు. నేడు ఆలయంలో జేష్టాభిషేక మహోత్సవం నిర్వహించనున్నారు. కాగా నేడు నిత్య కల్యాణాలను నిలిపివేయనున్నారు.

## తెలుగు రాష్ట్రాల డాన్స్ పోటీల పాంప్లెట్స్ ఆవిష్కరణ

- ముఖ్య అతిథిగా ఢీ విన్నర్ జాను లిరి హాజరు

**ఇల్లందు, జూన్ 10, ప్రజాజ్యోతి :** డాన్స్ మాస్టర్లు బాల, సాయి ల జ్ఞాపకార్థం వెంకట్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 14న జెకె కాలనీలోని సిఈఆర్ క్లబ్ లో జరగనున్న 2 తెలుగు రాష్ట్రాల డాన్స్ పోటీల పాంప్లేట్స్ ను మంగళవారం ఇల్లందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిఎస్పి కార్యాలయంలో డిఎస్పి ఎన్. చంద్రభాను చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, డిఎస్పి లు మాట్లాడుతూ తన తోటి డాన్స్ మాస్టర్ల జ్ఞాపకార్థం డాన్స్ మాస్టర్లు కడారి వెంకటేష్, అరుణ్ కుమార్ లు 2 తెలుగు రాష్ట్రాల డాన్స్ పోటీలను నిర్వహించడం సంతోషకరమన్నారు. ప్రస్తుత సమాజంలో యువత వారి సొంత తెలివితేటలతో ఎదగాలని కోరారు. యువత చెడు వ్యాసనాలకు బానిక కాకుండా సన్మార్గంలో నడవాలని సూచించారు. యువత గంజాయి, మాదాక ద్రవ్వాలకు అలవాటు పడి జీవితాన్ని అంధకారం చేసుకోవద్దని కోరారు. కాగా ఈ డాన్స్ పోటీలకు ఢీ విన్నర్ జాను లిరి ముఖ్య అతిథిగా వస్తుందని నిర్వాహకులు కడారి వెంకటేష్, అరుణ్ కుమార్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ.డానియల్, యువజన కాంగ్రెస్ నాయకుడు ఈసం. లక్ష్మణ్, డాన్స్ మాస్టర్లు పాల్గొన్నారు.

